ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
శుక్రవారం 14 నవంబరు 2025



దక్షిణాదికి విద్యుత్ అందిస్తున్న రామగుండం ఎన్టీపీసీ..!

- నేడు వ్యవస్థాపక దినోత్సవం
- సీఎస్ఆర్ నిధులతో సామాజిక కార్యక్రమాలు



దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలకు విద్యుత్‌ను అందిస్తోంది రామగుండం ఎన్టీపీసీ. దేశంలో మూడో సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం, ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ ప్రాజెక్టుగా గుర్తింపు పొందింది. నిర్దేశిత లక్ష్యాలను అధిగమిస్తూ అవార్డులు, రివార్డులను సొంతం చేసుకుంటోంది. ఉత్పత్తితోపాటు సామాజిక బాధ్యతలో భాగంగా సీఎస్ఆర్ ద్వారా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చేపడు తోంది. 1978 నవంబరు 14న పునాది రాయిపడింది. నాలుగు దశాబ్దాలకు పైగా విద్యుత్ సరఫరా చేస్తోంది. శుక్రవారంతో 47 వసంతాలు పూర్తి చేసుకొని 48వ సంవత్సరంలోకి అడుగు పెడుతోంది.

7

భూసేకరణ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలి

రామగిరి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): భూసేకరణ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష రెవెన్యూ అధికారులకు సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సింగరేణి, రెవెన్యూ అధికారులతో సమావేశమయ్యారు. జాతీయ రహదారుల పెండింగ్ పరిహారంతోపాటు సింగరేణి భూసేకరణ అంశంపై మాట్లాడారు. బుధవారంపేట్, రామయ్యపల్లి, ఆదివారంపేట్, గ్రామాలలో సింగరేణికి అవసరమైన భూసేకరణ వివరాలు అందించారని, అధికారుల సమన్వయంతో సజావుగా భూసేకరణ జరిగేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. జాతీయ రహదారి పెండింగ్ పరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీచేశారు. ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు, ఆర్డీవో సురేష్, తహసీల్దార్ సుమన్, ఎంపిడివో శైలజారాణి పాల్గొన్నారు.

పేదల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు



ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

మంథనిరూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం రాత్రి అడవి సోమన్‌పల్లి గ్రామంలో పూర్తయిన 40 ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు నియోజకవర్గానికి 3500 చొప్పన రాష్ట్రంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజురు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలకు ప్రతీ సోమవారం డబ్బులు విడుదల చేస్తామన్నారు. సోమన్‌పల్లిలో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతాయని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రైతులు కటింగ్ పేరుతో ఇబ్బంది పెడితే ప్రజా ప్రభుత్వం కట్టింగ్‌కు స్వస్తి పలికి సన్న రకం వడ్లకు క్వింటాళ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంత్రి శ్రీధర్ బాబు బట్టలు పంపిణీ చేశారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. అడవి సోమన్‌పల్లిలో పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇంది రమ్మ ఇండ్ల కార్యక్రమంలో గృహ ప్రవేశాలు మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషక రమన్నారు.

బొగ్గు నాణ్యత వారోత్సవాలు ప్రారంభం

గోదావరిఖని, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ బొగ్గు నాణ్యత దినోత్సవాన్నిపురస్కరించుకొని గురువారం ఆర్‌జీ-1 ఓసీపీ-5లో బొగ్గు నాణ్యత వారోత్సవాలను సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్‌వీ సూర్య నారాయణ హాజరై జెండా ఆవిష్కరించి, అధికారులు, ఉద్యోగులతో క్వాలిటీ ప్రతిజ్ఞ చేయించారు. ప్రస్తుత పోటీ మార్కెట్లో బొగ్గు నాణ్యతకు ఉన్న ప్రాధాన్యతను, బొగ్గు నాణ్యతను పెంపునకు సూచనలు చేశారు. జీఎం లలిత్ కుమార్, అధికారులు ముజుందార్, ఎస్ మధుసూదన్, ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోశం, పొనుగోటి శ్రీనివాస్, కే చంద్రశేఖర్, డీ రమేష్, ఎల్ రమేష్, చిలుక శ్రీనివాస్, రాంమోహన్‌రావు, రమేష్‌బాబు, రమేష్ పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎం రవీందర్ రెడ్డి, గుర్రం ప్రభుదాస్, బీ బ్రహ్మాజీ, ఏ రవిపాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై విస్తృత ప్రచారం



రైతులు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ చెట్టు

- సహకార సంఘాలకు సాగు విస్తీర్ణ బాధ్యతలు
- పదివేల ఎకరాల సాగు లక్ష్యంగా అడుగులు
- సొసైటీల వారీగా రైతులతో అవగాహన సదస్సులు
- ప్రస్తుతం 3600 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు

సుల్తానాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ పంట సాగుపై జిల్లా యంత్రాంగం విస్తృత ప్రచారం చేస్తోంది. ప్రస్తుతం సాగుకన్నా అదనంగా మరో రెండు వేల ఎకరాలు సాగు లక్ష్యంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. మూడేళ్ల నుంచి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు కొనసాగుతుంది. ఎంపిక చేసిన రైతులతో ప్రస్తుతం 3600 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తోంది. అయితే ఆశించిన స్థాయిలో సాగు జరగడం లేదని, ఇంకా ఎక్కువగా జిల్లాలో సాగు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఉద్యానవన శాఖతోపాటు వ్యవసాయ, సహకార శాఖల అధికారులను సమన్వయం చేస్తూ రైతులకు ఆయిల్‌పామ్ సాగుతో కలిగే లాభాల గురించి వివరిస్తున్నారు. ఇటీవల కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లాలోని సహకార సంఘాల ద్వారా అదనంగా ఆయిల్ పామ్ సాగుకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. సహకార సంఘాల సీఈఓలు రైతులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు అన్ని సొసైటీల ద్వారా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తుంది. కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ, ఉద్యానవనశాఖ అధికారులు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. గ్రామాలు, మండలాల పరిధిలోని రైతు గ్రూపుల్లో ఆయిల్ పామ్ పంట సాగు, లాభాలు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఏ పంట సాగు చేసినా ఖర్చులు పెరిగిపోయి, నికర ఆదాయం తక్కువ వస్తుందని, అది కూడా వాతావరణం అనుకూలిస్తేనే పంట చేతికి వచ్చే అవకాశం ఉందని వివరిస్తున్నారు. ఆయిల్‌పామ్ సాగు చేస్తే అకాల వర్షాలు, ఈదురుగాలులతో నష్టం ఉండదని, కోతులు, అడవి పందులు, ఇతర చీడపీడల బెడద ఉండదని, మందుల పిచికారి అవసరం రాదని తెలుపుతున్నారు. ఆయిల్‌పామ్ పంటకు డిమాండ్ ఉంటుందని, టన్నుకు రూ.19 వేల నుంచి రూ.21 వేల వరకు ధర పలుకుతుందన్నారు. పంట దిగుబడులు అమ్ముకోవడానికి ఇబ్బంది లేదని, కంపెనీ వారే

(మిగతా 8వ పేజీలో)

నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి



ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

రామగిరి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): మంథని నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం రామగిరి అతిథి గృహంలో ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. డిసెంబరు 7 వరకు మిషన్ భగీరథ సంబంధించి పైప్‌లైన్ అభివృద్ధి పనులు, మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని అడవి సోమన్‌పల్లి యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం సకాలంలో పూర్తి కావాలని సూచించారు. మండలంలోని కేజీబీవీ కౌంపౌండ్ వాల్, ఆదర్శ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను, పాఠశాలలో కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, హాస్టల్ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకొని రావాలని తెలిపారు. ఆర్డీవో సురేష్, ఈఈ మిషన్ భగీరథ శ్రీనివాస్, మిషన్ భగీరథ గ్రిడ్ అధికారి పూర్ణచందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలందించడంలో వార్డు అధికారులదే కీలక పాత్ర

కోల్‌సిటీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ప్రజలకు క్షేత్ర స్థాయిలో సేవలందించడంలో వార్డు అధికారులు కీలక పాత్ర పోషించాలని అదనపు కలెక్టర్, నగర కమిషనర్ అరుణశ్రీ పేర్కొన్నారు. గురువారం వార్డు అధికారులతో సమావేశం నిర్వహించి వారికి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ జియో ట్యాగింగ్, సర్వేల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, సమస్యల పరిష్కారం వంటి సేవలకు ట్యాబ్‌లు ఉపయోగపడుతాయన్నారు. సమస్యలను ప్రజలు వార్డు అధికారులకు స్వయంగా లేదా ఫోన్ ద్వారా దృష్టికి తీసుకురావాలన్నారు. నల్లా కనెక్షన్ల వివరాలు, ఫోటోలు, డాక్యుమెంట్లు, అమృత్‌యాప్‌లో నమోదు చేయడంపై వార్డు అధికారులకు శిక్షణనిచ్చారు. ఈఎస్ గురువీర, ఈఈ రామన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేవునిపల్లి ఆలయ హుండీల లెక్కింపు



పెద్దపల్లి రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): దేవునిపల్లి లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 2 నుంచి 11 వరకు నిర్వహించారు. గురువారం ఆలయ ఆవరణలో డివిజన్ దేవాదాయ, ధర్మదాయ పరిశీలకులు సత్యనారాయణ, ఆలయ ఈవో ముద్దసాని శంకర్ సమక్షంలో హుండీలను లెక్కించారు. హుండీల ద్వారా 6 లక్షల 82వేల 753, సేవా టిక్కెట్‌ల ద్వారా 2 లక్షల 55వేల 65 రూపాయలు, టెండర్ల ద్వారా 6 లక్షల వెయ్యి సమకూరాయన్నారు. తైబజార్ ద్వారా 68వేల 400, మిశ్రమవెండి 365 గ్రాములు, మిశ్రమ బంగారం 3 గ్రాములు రాగా మొత్తం 16 లక్షల 7 వేల 218లు ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో తెలిపారు. హుండీల లెక్కింపులో ఆలయ చైర్మన్ బొడ్డుపల్లి సదయ్య, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. హుండీలను శ్రీవల్లి సేవా సంస్థ వారు లెక్కించారు. కాంగ్రెస్ నాయకులు బొక్కల సంతోష్, ఆలయ ప్రధాన అర్చకులు కొండపాక శ్రీకాంతచార్యులు పాల్గొన్నారు.

15న యూనిటీ మార్చ్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ వేణు

పెద్దపల్లి కల్చరల్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): యూనిటీ మార్చ్ ఈ నెల 15న నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ వేణు తెలిపారు. గురువారం వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేడుకలపై సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వల్లభాయ్‌పటేల్ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నదని, జిల్లాలో కూడా చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ ఐటీఐ కళాశాల నుంచి జూనియర్ కళాశాల వరకు ఉంటుందని, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యూనిటీ మార్చ్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. జిల్లా యువజన అధికారులు సురేష్, వెంకట్, రాంబాబు, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి, నీతారెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్, పీఈటీలు, ఎన్‌సీసీ అధికారి ధృవకుమార్ పాల్గొన్నారు.

హిందూ సమాజాన్ని సంఘటితం చేయాలి



మాట్లాడుతున్న వినాయక్‌రావు దేశ్ పాండే

కళ్యాణ్‌నగర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): హిందూ సమాజాన్ని కాపాడుకోవాలని, ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత మనదేనని విశ్వహిందు పరిషత్ అఖిల భారత సహ సంఘటన మంత్రి వినాయక్‌రావు దేశ్ పాండే అన్నారు. గురువారం శారదానగర్‌లోని విశ్వహిందు పరిషత్ భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమాజాన్ని సంఘటన చేయడంలో మీవంతు పాత్ర ఉండాలని, దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఆర్థికంగా ఉన్నవారు పేద హిందువులకు సహాయం చేస్తూ మన ధర్మాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. వీహెచ్‌పీ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ స్వరూప్, కిరణ్, సత్యం, ముష్కె సంపత్, అడిగొప్పుల రాజు, మునిగాల సంపత్, పొన్నం అంజన్న, రవీందర్, వెంకటస్వామి, తిరుమల, భవానీ, పాల్గొన్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడే బాధ్యత నాది



గోదావరిఖని, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): రామగుండంలో హిందూ ధర్మాన్ని కాపాడుతానని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడారు. రామగుండంలో అధికారుల పొరపాటుతో జరిగిన ఘటనలకు తాను బాధపడ్డానని, ప్రజల మనోభావాలను గౌరవిస్తూ వెంటనే పునర్నిర్మాణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. తన ఇంటి ముందున్న మైసమ్మ గుడిని కూడా తొలగించారని, ఈ వ్యవహారంలో అధికారులను మందలించామన్నారు. రామగుండాన్ని ఉత్తర తెలంగాణలోనే ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామన్నారు. గోదావరిఖని పట్టణంలో కబ్జాకు గురైన పోచమ్మ మైదానంలోని పోచమ్మ గుడిని అన్నీ సౌకర్యాలతో నిర్మించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయని, మరో రూ.50లక్షలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోదండ రామాలయంలో గాలిగోపుర నిర్మాణం, సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాజీవ్ రహదారి వెంట రైల్వే ఫ్లైఓవర్ వద్ద దారి మైసమ్మ దేవాలయాన్ని నిర్మించామని, త్వరలోనే ప్రతిష్ట కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రజలు కాలనీల్లోని అన్నీ గుళ్లలో ధూపదీప నైవేద్యాలు జరిగేలా చొరవ చూపాలని కోరారు. రాజకీయం చేయడానికి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, తాను విమర్శలకు భయపడేవాడిని కాదన్నారు. అన్నీ మతాల మనోభావాలను గౌరవిస్తున్నా నిధులు ఇచ్చామన్నారు.

మహిళా సంఘాలకే కుందనపల్లి బూడిద...

కుందనపల్లిలోని ఎన్టీపీసీ యాష్ పాండ్ నుంచి బూడిద లోడింగ్, అమ్మకాల బాధ్యతను ఇక నుంచి ప్రభావిత గ్రామమైన కుందనపల్లి మహిళా సంఘాలకు ఇచ్చేందుకు ఆలోచన చేస్తున్నామన్నారు. ఇన్నాళ్లు ఆ యాష్‌పాండ్ మీద పడి దోచుకున్న వారు ఇప్పుడు సాధ్యపడకపోవడంతో అడ్డగోలుగా ఆరోపణలు చేస్తూ మాట్లాడుతున్నారన్నారు.

జేఎన్టీయూలో ఫ్రెషర్స్ డే హంగామా



ఫ్రెషర్స్ డేలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

రామగిరి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి) జేఎన్టీయూ(మంథని) ఇంజనీరింగ్ కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు పలికే కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి మండల కేంద్రంలో సాయి గార్డెన్స్‌లో ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీ అంబర్ కిషోర్ ఝా ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడవద్దన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఏసీపీ మడత రమేశ్, కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్, వైస్ ప్రిన్స్‌పాల్ ఉదయ్‌కు మార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

వీటితో వేగేదెలా....?

- భయభ్రాంతులకు గురి చేస్తున్న శునకాలు, కోతులు
- ఏడు నెలల్లో 961మందికి కుక్కకాటు....
- కోతుల దాడుల్లో 306మందికి గాయాలు
- పట్టించుకోని కార్పొరేషన్, సింగరేణి అధికారులు

కళ్యాణ్‌నగర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శునకాలు, కోతుల దాడులు పెరిగిపోవడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఏడు నెలల్లో శునకాల దాడుల్లో 961మంది గాయపడగా కోతుల దాడుల్లో 306మంది గాయాలపాలయ్యారు. రెండు రోజుల క్రితం ఇందిరానగర్‌లో సహస్ర అనే నాలుగేళ్ల చిన్నారిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. ఆరు నెలల క్రితం రామగుండం ముబారక్‌నగర్‌కు చెందిన మూడేళ్ల బాలుడు హైమద్‌పై దాడి చేయగా తీవ్రంగా గాయపడిన బాలుడిని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ చొరవతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు. బాపూజీనగర్‌కు చెందిన ప్రసాద్ అనే యువకునిపై దాడి చేసి ముక్కు, కంటి భాగాన్ని కొరకడంతో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లగా అతన్ని హైదరాబాద్‌కు తరలించారు. రామగుండం కార్పొరేషన్‌తోపాటు నియోజకవర్గంలో నిత్యం శునకాల దాడిలో గాయపడి గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి చికిత్స కోసం వస్తున్నారు.



వీధుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

ఆహారం కోసం వందల సంఖ్యలో కోతులు గోదావరిఖని ప్రాంతంలోని పలు కాలనీల్లో ఇండ్లపీకి పందిరి వేస్తున్నాయి. ఇంట్లో సామగ్రిని ఎత్తుకెళ్లడం, వస్తువులను చిందరవందర చేయడంతో పాటు పలువురిని గాయపరుస్తున్నాయి. ఉదయ్‌నగర్‌లో ఓ వ్యక్తిపై దాడికి పాల్పడడంతో పాటు చిన్నారులపై దాడులు చేస్తున్నాయి. గతంలో కుక్కల బెడదనే ఉండే రామగుండంలో ఇప్పుడు కోతుల బెడద కూడా ఎక్కువైంది. మున్సిపల్ అధికారులు కోతులను పట్టడానికి జాలీలు ఏర్పాటుచేసినప్పటికీ అందులో కోతులు చిక్కకపోవడంతో అధికారులు కూడా చేతులెత్తేశారు. పలు కాలనీల్లో రాత్రి వేళల్లో కుక్కలు గుంపులు గుంపులుగా చేరి వాహనదారులను, పాదాచారులపై దాడులకు పాల్పడుతున్నాయి. ఒంటరిగా వెళ్లాలంటే ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉదయం వేళ కోతుల బెడద, రాత్రి వేళ కుక్కల బెడదతో రామగుండం ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ఏడు నెలల్లో 961మందికి కుక్క కాటు...

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏడు నెలల కాలంలో 961మంది కుక్క కాటుకు గురయ్యారు. నిర్లక్ష్యం చేస్తే రేబిస్ వ్యాధి సోకే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఏప్రిల్‌లో 132మంది, మేలో 120, జూన్‌లో 143, జూలైలో 114, ఆగస్టులో 101, సెప్టెంబరు 140, అక్టోబరు 211మంది కుక్కకాటుకు గురై గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చారు. నిత్యం కుక్కలు దాడులు చేస్తుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

కోతుల దాడుల్లో 306మంది...

కోతులు కూడా ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఏప్రిల్‌లో 41, మేలో 9, జూన్‌లో 9, జూలైలో 31, ఆగస్టులో 72, సెప్టెంబరు 81, అక్టోబరు 62మందిపై దాడి చేసి గాయపరిచాయి. కోతుల నియంత్రణ చర్యలు చేపట్టినా అవి మళ్లీ వస్తుండడంతో కార్పొరేషన్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. కొండముచ్చులను తీసుకువచ్చినా కోతులు వాటికి భయపడడం లేదు.

నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు...

- దండె రాజు, ఆర్ఎంఓ, ఖని జనరల్ ఆసుపత్రి



ఇటీవల కుక్కలు, కోతుల దాడులు పెరిగిపోయాయి. ఎవరైనా దాడికి గురైతే వెంటనే గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రావాలి. కుక్క కాటుకు యాంటీ రేబిస్ అందుబాటులో ఉన్నాయి. పెంపుడు కుక్కలు, వీధి కుక్కలు కరిచినా, కోళ్ళతో గీరినా నిర్లక్ష్యం చేయవద్దు. ఆసుపత్రికి వచ్చి వ్యాక్సిన్ తీసుకోవాలి. దీంతో ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడవచ్చు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం


ఈశ్వరయ్య(ఫైల్)

కరీంనగర్ క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారులోని పద్మనగర్ బైపాస్ రోడ్డు జంక్షన్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లి మండలం చింతకుంట రాజ్‌నగర్‌లో నివాసం ఉంటున్న కొడిమ్యాల మండలం రాముని పల్లికి చెందిన గడ్డం ఈశ్వరయ్య(34) దుర్మరణం చెందాడు. పెయింట్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న ఈశ్వరయ్య ఉదయం 10 గంటల సమయంలో చింతకుంట నుంచి స్నేహితుడు చిరంజీవితో కలిసి కోతిరాంపూర్‌కు ద్విచక్రవాహనంపై వెళుతుండగా వెనుక నుంచి లారీ ఓవర్‌టేక్ చేస్తూ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఈశ్వరయ్య రోడ్డుపై పడగా అతని పైనుంచి లారీ వెళ్లటంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. చిరంజీవికి కూడా గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని టూటౌన్ పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

సుల్తానాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాట్నపల్లి, గర్రెపల్లి గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరిలో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. బుధవారం రాత్రి రాజీవ్ రహదారిపై ప్రమాదం జరుగగా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. వీరిలో పెద్దపల్లి పట్టణం భూంనగర్‌కు చెందిన భాను విజయానంద్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కుమారుడి వివాహ పత్రికలను బంధువులకు పంచడానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతుడు మంచిర్యాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- ఇద్దరికి తీవ్రగాయాలు

రుద్రంగి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం శివారులోని మానాల ఎక్స్‌రోడ్డు వద్ద గురువారం ఉదయం ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రంగి శివారులోని కోరుట్ల-వేములవాడ ప్రధాన రహదారిలోని మానాల ఎక్స్‌రోడ్డు వద్ద ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని టీఎస్ 23 టీ 4536 నంబర్‌గల ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో బైక్‌పైన ఉన్న రుద్రంగికి చెందిన బీమనాతి మురళి అనే వ్యక్తితోపాటు ప్రభుత్వ ఉపాధ్యాయురాలికి తీవ్రగాయాలు కావడంతో వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మురళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డిజిటల్ చెల్లింపులకే ప్రాధాన్యం



- ఆన్‌లైన్‌లోనే విద్యుత్ బిల్లుల చెల్లింపులు
- క్యూలో నిలుచునే బాధ తప్పిందంటున్న వినియోగదారులు

గణేశ్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ బిల్లు చెల్లించేందుకు ఇది వరకు ఎన్‌పీడీసీఎల్ బిల్లుల కేంద్రాల వద్ద వినియోగదారులు బారులు తీరేవారు. గడువు తేదీ వస్తే ఒక్కోసారి గంటల తరబడి నిలుచుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం పరిస్థితి మారింది. చాలా మంది డిజిటల్ చెల్లింపులకే ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యుత్ అధికారులు డిజిటల్ చెల్లింపులపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారు. వినియోగదారుల సౌలభ్యం కోసం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపుల విధానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రతి ఏటా 10 శాతం విద్యుత్ వినియోగదారులు తమ తమ నెల వారి విద్యుత్ బిల్లులను టీజీఎన్‌పీడీసీఎల్ యాప్, టి వ్యాలెట్, గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చెల్లిస్తున్నారు. గత ఏడాది 2024 సంవత్సరంలో 10,93,689 వినియోగదారులు ఆన్‌లైన్ ద్వారా చెల్లింపు చేయగా ఈ ఏడాది నవంబర్ 11 వరకు 14,66,588 మంది వినియోగదారులు చెల్లించారు.

● అవగాహన అవసరం..

నగరం, పట్టణాలు, మండల కేంద్రాల్లో చదువుకున్న వారు మాత్రమే డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఖ్య తక్కువగా ఉంది. ఆయా చోట్ల వినియోగదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామాల్లో డిజిటల్ చెల్లింపులు 30 శాతం కూడా దాటట్లేదు. బిల్లు జారీ చేసిన పదిహేను రోజుల్లో చెల్లించాలి. లేకపోతే 75 నుంచి 150 రూపాయల వరకు జరిమానా రూపంలో కట్టాల్సి ఉంటుంది. డిజిటల్ చెల్లింపులు చేస్తే చివరి తేదీపై నోటిఫికేషన్లు వస్తుంటాయి. కొన్ని ప్లాట్‌ఫారాల్లో ఆటో పే ఆప్షన్ కూడా ఉంది. కార్యాలయ కౌంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎక్కడి నుంచైనా నిమిషాల వ్యవధిలో చెల్లించవచ్చు. చెల్లించిన తర్వాత వెంటనే లావాదేవీ నమోదవుతుంది.

ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు సులభం

- మేక రమేష్‌బాబు, టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ



విద్యుత్ వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లోని ప్లే స్టోర్ లో టీజీఎన్‌పీడీసీఎల్ అని టైప్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులో విద్యుత్ బిల్లు పై ఉన్న యుఎస్సీ నంబర్ నమోదు చేసుకుని విద్యుత్ బిల్లు చెల్లించవచ్చు. ఈ విధానంలో బిల్లు రాగానే నోటిఫికేషన్ వస్తుంది. టీజీఎన్‌పీడీసీఎల్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా బిల్లుల చెల్లింపును సులభతరం చేసింది. వినియోగదారులు బిల్లులను డిజిటల్ రూపంలో చెల్లించి సమయాన్ని ఆదా చేసుకోవాలి.

పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలి

బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేశం


ధర్మపోరాట దీక్షలో నినాదాలు చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

సుభాష్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచడానికి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేశం, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య అన్నారు. గురువారం బీసీ జేఏసీ నాయకుడు దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్మపోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. మేమెంతో మాకంత వాటాలు కావాలని కోరారు.

కేంద్రంపై ఒత్తిడి చేసేందుకు వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగానే ఈ దీక్షతోపాటు ఈనెల 16న రన్ ఫర్ సోషల్ జస్టిస్, 18న ఎంపీలతో ములాకాత్, 23న అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబరు మొదటి వారంలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు. ఈదీక్షకు తెలంగాణ జాగృతి అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ సంఘీబావం తెలిపారు. ఈ దీక్షలో బీసీ జేఏసీ నాయకులు జీఎస్ ఆనంద్, దేవరకొండ సంతోషి లక్ష్మి, మంతెన కిరణ్, వాయిల రాజ్‌కుమార్, గుమ్మడి శ్రీనివాస్, అశిష్, బియ్యని తిరుపతి, రవీంద్రాచారి, రామ్మూర్తి, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

సంపులో పడిన ఆవు.. రక్షించిన ఫైర్ సిబ్బంది

కరీంనగర్ క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ కలెక్టరేట్‌లోని ఒక నీటి సంపులో పడిన ఆవును కరీంనగర్ ఫైర్ సిబ్బంది రక్షించారు. గురువారం ఉదయం ఒక ఆవు కలెక్టరేట్ క్యాంటీన్ వద్ద ఉన్న నీటి సంపులో ప్రమాదవశాత్తు పడిపోయింది. సమాచారం అందడంతో కరీంనగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది అక్కడికి వెళ్లి ఆవును క్షేమంగా బయటకు తీశారు.

విషాహారం తిని గొర్రెలు మృతి

ధర్మారం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): విషాహారం తిని 10 గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని కటికెన పల్లిలో చోటు చేసుకుంది. కటికెనపల్లి గ్రామానికి చెందిన ఆవుల మల్లేశంనకు 30 గొర్రెల వరకు ఉండగా వాటిని మేపేందుకు శివారులోని ఊర చెరువు సమీపంలోకి వెళ్లారు. బుధవారం సాయంత్రం మేత మేసిన గొర్రెలు ఇంటికి వచ్చే సమయంలో అప్పుడే కోసిన పొలంలో విషాహారం తిని అస్వస్థతకు గురయ్యాయి. గురువారం ఉదయం ప్రాణాపాయస్థితిలో ఉన్న గొర్రెలకు చికిత్స అందించేలోపే 10 గొర్రెలు మృత్యువాత పడ్డాయని మిగత గొర్రెలు తీవ్ర అస్వస్థతతో ఉన్నాయని యజమాని మల్లేశం తెలిపారు. గొర్రెల మృతితో ఆర్థికంగా నష్టపోయిన తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

వృద్ధురాలి ఆత్మహత్య

ఓదెల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో పురుగుల మందు త్రాగి రామినేని కనకమ్మ (67) అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుంది. మతిస్థిమితం సరిగాలేక జీవితంపై విరక్తి చెంది, బుధవారం తన ఇంటిలో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగింది. కుమారుడు గమనించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. మృతురాలి కుమారుడు రామినేని కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పొత్కపల్లి పోలీసులు తెలిపారు.

కాపర్ తీగ చోరీ

వీణవంక, నవంబరు13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేశాయిపల్లి పరిధిలోని ఐలాబాద్ గ్రామ శివారులో వ్యవసాయ భూమిలో గల 25కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్‌వైర్‌ను గుర్తు తెలియని నిందితులు ఎత్తుకెళ్లినట్లు చల్లూరు ఏఈ కాంతామళ్ల శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ వెంకటరెడ్డి తెలిపారు.

మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో సత్తాచాటిన విద్యార్థులు


లాస్యను మెమోంటోతో అభినందిస్తున్న అధ్యక్షుడు బాల్‌రాజు

సిరిసిల్ల టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): సదిశ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో సిరిసిల్ల పట్టణ విద్యార్థులు సత్తా చాటారు. గురువారం ప్రతిభ చాటిన విద్యార్థులను ఆయా పాఠశాలలో మెమోంటోలతో విద్యార్థులను అభినందించారు. సిరిసిల్ల నెహ్రూనగర్‌కు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన సాకేత్, ఆడెపు లిఖిత్‌లను ప్రధానోపాధ్యాయురాలు నాగుల భాగ్యరేఖ, ఉపాధ్యాయులు అభినందించారు.

సిరిసిల్ల అంబేద్కర్‌నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని యెన్నం లాస్య టాలెంట్ టెస్టులో అత్యుత్తమ ప్రతిభను కనబరచగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, ప్రధానోపాధ్యాయురాలు ఎన్ రమాదేవి, ఉపాధ్యాయులు మెమోంటోను అందించి అభినందించారు.


విద్యార్థులు సాకేత్, లిఖిత్

గ్యాస్ సిలిండర్ లీకై చెలరేగిన మంటలు


కాలిపోయిన వంట గది

ఎల్లారెడ్డిపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దుమాలకు చెందిన మహేందర్‌రెడ్డి ఇంటిలో గురువారం గ్యాస్ సిలిండర్ లీకై మంటలు చెలరేగాయి. భారీ మంటలు ఎగిసిపడడంతో వంట గదిలోని తినుబండారాలు, వస్తువులు కాలిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఘటనలో సుమారు రూ.3 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నారు. మహేందర్‌రెడ్డి ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓ శుభకార్యానికి వెళ్లాడు. ఇంట్లోని వంట గది నుంచి పొగలు, మంటలు రావడం గమనించిన చుట్టుపక్కల వారు ఆయనకు సమాచారం అందించారు. ఇంటికి చేరుకున్న మహేందర్‌రెడ్డి తాళం తీసి చూసే సరికి మంటలు వ్యాపిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బంది, చుట్టు పక్కల వారి సహాయంతో కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

ఐదుగురిపై కేసు నమోదు

కరీంనగర్ క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలంలోని సీతారాంపూర్‌కు చెందిన భూవివాదంలో ఐదుగురిపై కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాంపూర్‌కు చెందిన కాసర్ల హన్మంతుకు కొట్టె తిరుపతి, కొట్టె శంకర్, కొట్టె వెంకటేశం, కొట్టె అశోక్, కొట్టె సుధాకర్‌ల మధ్య భూ వివాదం ఉంది. బుధవారం రాత్రి కాసర్ల హన్మంతు భూమిలోకి ప్రవేశించిన ఐదుగురు ప్రహరీ కూల్చివేసినట్లు గురువారం వారిని అడుగగా భూమి తమని చంపుతామని బెదిరించినట్లు బాధితుడు కొత్తపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ బిల్ల కోటేశ్వర్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ముత్తారం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తాడిచర్ల ఓసీపీలో కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న ముత్తారం మండలానికి చెందిన ఇద్దరు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మండలంలోని కేశనపల్లికి చెందిన రాంపల్లి శ్రీధర్, మధుకర్‌గౌడ్ తాడిచర్ల ఓసీపీలో విధులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి బుధవారం వెళ్తున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా అడవి పందులు అడ్డువచ్చి వాహనాన్ని ఢీకొన్నాయి. దీంతో వారు కింద పడి గాయాలపాలయ్యారు. గమనించిన స్థానికులు ముత్తారం ఆర్‌పీఎం వద్ద ప్రథమ చికిత్స అనంతరం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్ క్రైం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా రెండు ట్రాక్టర్లను గురువారం పట్టుకున్నామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలం తీగలగుట్టపల్లిలోని రైల్వేగేట్ వద్ద ఒకటి, బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద మరొక ఇసుక లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్లను పట్టుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు సీఐ తెలిపారు.

వీణవంక: మండలంలోని కోర్కల్ గ్రామంలోని మానేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు గురువారం పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్టు ఏఎస్సై వెంకట్‌రెడ్డి తెలిపారు.

శంకరపట్నం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్‌ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన గుడెపు బాలకృష్ణ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా కేశవపట్నం శివారులో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ప్రపంచ వ్యవసాయ సదస్సులో కోనరావుపేట రైతులు

కోనరావుపేట, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జర్మనీలో జరుగుతున్న అంతర్జాతీయ వ్యవసాయ సదస్సులో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కాతుబండ శ్రీనివాస్, కాటిపల్లి వేణుగోపాల్‌రెడ్డి, నాగారం గ్రామానికి చెందిన ధూమ్‌పేట నాగరాజు గురువారం పాల్గొన్నారు. సదస్సులో ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు సుస్థిర సాగు విధానాల్లో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్కరణలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు, మార్గదర్శకులు సదస్సులో చర్చించినట్లు రైతు దూంపేట నాగరాజు తెలిపారు. ఈ సదస్సులో ధూంపేట్ నాగరాజు వ్యవసాయంపై జరిగిన చర్చల్లో పాల్గొని రాష్ట్రంలో రైతులు చేస్తున్న వ్యవసాయ సాగుపై వివరించారు. రాష్ట్రంలో వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్నాయని, అక్కడి రైతులు ఫర్టిలైజర్ క్రిమిసంహారక మందులు ఎక్కువ వాడుతున్నారని, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఇచ్చే సాంకేతిక పరిజ్ఞానం అందించాలని కోరారు. ఈ సదస్సులో వెదర్ స్టేషన్ల ద్వారా డేటా సేకరణ, నేల నాణ్యత విశ్లేషణ, స్మార్ట్ అగ్రికల్చర్, టెక్నాలజీ వంటి అంశాలలో ప్రాక్టికల్‌గా జర్మనీ వ్యవసాయ నిపుణులకు చూపించామని తెలిపారు. ఈ సదస్సులో తెలంగాణ అగ్రికల్చర్ శాఖ, అక్రర్డ్ ప్రాజెక్టు అధికారులు నాగరాజు ప్రతిభను ప్రశంసిస్తూ అభినందించినట్లు తెలిపారు.


తెలంగాణలో చేస్తున్న వ్యవసాయంపై జర్మనీ నిపుణులకు వివరిస్తున్న నాగరాజు

పెద్దబొంకూర్‌లో చోరీ

పెద్దపల్లి రూరల్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దబొంకూర్‌లో బుధవారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. గ్రామానికి చెందిన వేముల రమేష్ బుధవారం ఇంటికి తాళం వేసి కూతురు ఇంటికి వెళ్లాడు. గురువారం సాయంత్రం ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి గేట్ తాళం వేసి ఉండగా తలుపునకు ఉన్న తాళం పగలగొట్టి ఉండటంతో బాధితుడు రమేష్ 100కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పెద్దపల్లి రూరల్ పోలీసులు చేరుకొని పరిశీలించగా ఇంట్లో రెండు బీరువా తాళాలు పగలగొట్టడంతోపాటు, బట్టలు చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలోని అరతులం బంగారం, ఐదు వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. ముగ్గురు వ్యక్తులు సంచరిస్తున్న సీసీ ఫుటేజి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ముగిసిన ఎంజేపీ పాఠశాలల ఉమ్మడి జిల్లా స్పోర్ట్స్ మీట్



తిమ్మాపూర్‌లోని ఎంజేపీలో విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న సీఐ సదన్‌కుమార్, సుల్తానాబాద్‌లో అతిథులు..

తిమ్మాపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ సంక్షేమ గురుకుల విద్యా సంస్థల సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 11న ప్రారంభమైన సీనియర్, జూనియర్ బాలికల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలు గురువారం ముగిశాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అండర్ -14, అండర్-19 అంశాలలో 15 ఎంజేపీ పాఠశాలలు, 15 క్రీడాంశాలలో 636మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి తిమ్మాపూర్ సీఐ సదన్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌సివో అంజలి, ప్రిన్సిపాల్స్ సరిత, సృజన, విమల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● విజేతలుగా సుల్తానాబాద్, బీర్పూర్ జట్టు

సుల్తానాబాద్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14, 19 విభాగంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో సుల్తానాబాద్, జగిత్యాల జిల్లా బీర్పూర్ జట్టు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించి, విజేతగా నిలిచాయి. మండలంలోని భూపతిపూర్‌లోని జ్యోతిరావుపూలే గురుకులంలో మూడు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలు గురువారం రాత్రి ముగిశాయి. విజేతలకు ముఖ్యఅతిథిగా రామగుండం గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ శిరీష చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాలోని 14 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి. సుల్తానాబాద్ జట్టు అండర్ 19 విభాగంలో ఓవరాల్ చాంపియన్ షిప్‌తోపాటు వ్యక్తిగత చాంపియన్ షిప్‌ను అంజి గెలుచుకున్నారు. అలాగే అండర్ 14లో ఓవరాల్‌గా బీర్పూర్ జట్టు సాధించగా, విజయ్ వ్యక్తిగత చాంపియన్‌గా నిలిచాడు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి ప్రిన్సిపాల్ జయసింగ్, సుల్తానాబాద్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్‌ప్రిన్సిపాల్ సురేష్, సంక్షేమ అధికారి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

మెట్‌పల్లిటౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మెట్‌పల్లి పట్టణంలోని టీచర్స్ కాలనీలో గురువారం అనుమానాస్పద స్థితిలో ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన బగ్గాల లక్ష్మి అలియాస్ నేరెళ్ల రాజగంగు(50) మృతిచెందింది. మెట్‌పల్లి ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన లక్ష్మికి ఇద్దరు కూతుళ్లు కాగా పెళ్లిలు చేసిన అనంతరం భర్తతో విడిపోయి మెట్‌పల్లి పట్టణంలో ఒంటరిగా నివాసం ఉంటోంది. లక్ష్మి కొంతకాలంగా కాలేయ వ్యాధితో బాధపడుతోంది.

బుధవారం ఆమె ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు ఆమె చిన్నకూతురు అనూషకు సమాచారం ఇచ్చారు. ఆమె ఇంటికి వచ్చి చూసే సరికి మంచంపై లక్ష్మి మృతదేహం నగ్నంగా ఉన్నట్లు తెలిపారు. లక్ష్మి మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ చిన్న కూతురు అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ వివరించారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక


ధనుష్‌ను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు

సిరిసిల్ల టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థి ధనుష్ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. సిరిసిల్ల పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ధనుష్ ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, వ్యాయామ ఉపాధ్యాయుడు తడక సురేష్, ఉపాధ్యాయులు గురువారం మెమోంటోతో అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ శుక్రవారం, శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డాన్ బాస్కో అకాడమిలో జరగనున్న ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ధనుష్ పాల్గొంటారని అన్నారు.

ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ సమీక్ష


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జోన్ ఈడీ పగిడిమర్రి సోలమన్

భగత్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జోన్ పరిధిలోని రీజినల్ మేనేజర్లు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లతో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని రీజియన్ల పనితీరు, ఆర్థిక పరిస్థితి, ప్రమాదాల నివారణ చర్యలు, రానున్న మేడారం జాతరకు సన్నద్ధతను సమీక్షించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్లు బి రాజు, డి విజయభాను, టి జ్యోత్స్న, ఎ సరిరాం, ఎస్ భవాని ప్రసాద్, డిప్యూటి రీజినల్ మేనేజర్లు ఎస్ భూపతిరెడ్డి, ఎస్ మధుసూదన్, కె భానుకిరణ్, మహేష్, వి మల్లయ్య, ఎస్ రామయ్య, డి శ్రీహర్ష, డిప్యూటి చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ స్వప్నకుమారి, ఎస్ ప్రణీత్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి కె యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరసింహుడి సన్నిధిలో మంత్రి లక్ష్మణ్‌కుమార్ పూజలు



పూజలు చేస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గురువారం ఉదయం సందర్శించారు. ఆలయం పక్షాన వేదపండితులు, అర్చకులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మొదట ఆయన ధ్వజ స్థంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శనం చేసుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు మంత్రి యమధర్మ రాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోశారు. మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను ఆలయం పక్షాన ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి ఘనంగా ఆశీర్వదించారు.

ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ మంత్రి లక్ష్మణ్‌కుమార్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి డీఎడ్ పరీక్షలు

కరీంనగర్ టౌన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): డీఎడ్ మొదటి సంవత్సరం పరీక్షలు డిసెంబర్ 1 నుండి 6వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరుగుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ హైస్కూల్), ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు (ఉర్దూ) ముకరంపుర లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

దక్షిణాదికి విద్యుత్ అందిస్తున్న రామగుండం ఎన్టీపీసీ..!

- నేడు వ్యవస్థాపక దినోత్సవం
- సీఎస్ఆర్ నిధులతో సామాజిక కార్యక్రమాలు



ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన అప్పటి ప్రధాని మొరార్జీదేశాయ్(ఫైల్)

జ్యోతినగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): దక్షిణాది విద్యుత్ అవసరాలను తీర్చంలో రామగుండం ఎన్టీపీసీ కీలక పాత్ర పోషిస్తున్నది. యేటా ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తూ విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నది. 1978 నవంబరు 14 అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయ్ చేతుల మీదుగా పునాది రాయి పడింది. నిర్ణీత గడువు కన్నా ముందే ఉత్పత్తిని ప్రారంభించాయి. ఈ ప్రాజెక్టులో పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు రోజుకు 42 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం ఉంటుంది. 2100 మెగావాట్ల సామర్థ్యం ఉన్న స్టేజ్ 1, స్టేజ్ 2 యూనిట్లలో విద్యుత్ ఉత్పత్తికి సింగరేణి నుంచి రోజుకు 32వేల మెట్రిక్ టన్నులు, ఒడిశాలోని మహానది కోల్‌ఫీల్డ్స్ నుంచి 8వేల మెట్రిక్ టన్నుల బొగ్గు ఒప్పందం ఉంది. ప్రాజెక్టు అవసరమైన 6.5 టీఎంసీల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎన్టీపీసీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నిల్వ ఉంచుతారు.

ప్రాజెక్టుకు అవార్డులు.. రివార్డులు..

రామగుండం ఎన్టీపీసీకి 47 సంవత్సరాలలో అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించాయి. 2025 ఎనర్జీ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. రాజ్ భాష హిందీ అమలులో ప్రాజెక్టుకు కేంద్రం నుంచి జాతీయస్థాయి పురస్కారం లభించింది. టీఎస్‌టీపీపీకి నేషనల్ సేఫ్టీ 2025 అవార్డు లభించింది.

ఏ రాష్ట్రానికి ఎంత విద్యుత్...

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు 754 మెగావాట్లు(29శాతం)
- తమిళనాడుకు 572 మెగావాట్లు(22శాతం)
- కర్నాటకకు 416 మెగావాట్లు(16శాతం)
- కేరళకు 312 మెగావాట్లు(12శాతం)
- గోవాకు 130 మెగావాట్లు(5శాతం)
- పాండిచ్చేరికి 52 మెగావాట్లు(2శాతం)
- ఎవరికీ కేటాయించనిది(అన్ అలాటెడ్) 364మెగావాట్లు(14శాతం)

సామాజిక బాధ్యత..

విద్యుత్ ఉత్పత్తితోపాటు ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నది. సీఎస్ఆర్ నిధులు వివిధ కార్యక్రమాలకు ఖర్చు చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, గ్రామాలలో వసతుల కల్పన, విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధి కోసం సంస్థ చేయూతనిస్తోంది. విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ఉపకార వేతనాల కార్యక్రమాలను చేపట్టింది.

పర్యావరణ పరిరక్షణకు కృషి

ఎన్టీపీసీ పరిసర ప్రాంతంలో సుమారు 14 లక్షల చెట్లను సంస్థ సంరక్షిస్తున్నది. ప్రాజెక్టు నుంచి వెలువడే బూడిద సమస్యను నివారించడానికి ఎన్టీపీసీ వినూత్న పథకాలను అమలు చేస్తోంది. పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రాజెక్టుకు ఐఎస్‌వో-14001 గుర్తింపు లభించింది.

టిఎస్‌టిపిపి స్టేజ్ 2 నిర్మాణానికి రెడీ..

రామగుండం ఎన్టీపీసీ ఆవరణలో 4000 మెగావాట్ల మరో ప్రాజెక్టును నిర్మిస్తోంది. మొదటి దశలో 800 మెగావాట్ల రెండు యూనిట్లు పూర్తయ్యాయి. మరో 2400 మెగావాట్ల నిర్మాణం జరగనుంది.

సమష్టి కృషితో ప్రగతి పథంలో

- ఈడీ చందన్ కుమార్ సామంత

ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్టు కార్మికుల సమష్టి కృషి ఫలితంగా రామగుండం ప్రాజెక్టు ప్రగతిపథంలో నడుస్తోంది. రక్షణతో కూడిన నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్య తనిస్తాం. ఉత్పత్తి, రక్షణ, పర్యావరణ పరిరక్షణ, సీఎస్ఆర్, ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం. ఎన్టీపీసీ రేజింగ్ డే సందర్భంగా సిబ్బందికి, ఈ ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు.

యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభ వివరాలు

స్టేజ్-1
200 మెగావాట్ల 1వ యూనిట్ 1983 అక్టోబర్ 26
200 మెగావాట్ల 2వ యూనిట్ 1984 మే
200 మెగావాట్ల 3వ యూనిట్ 1984 డిసెంబర్

స్టేజ్-2
500 మెగావాట్ల 4వ యూనిట్ 1988 జనవరి
500 మెగావాట్ల 5వ యూనిట్ 1989 మార్చి
500 మెగావాట్ల 6వ యూనిట్ 1989 అక్టోబర్

స్టేజ్-3
500 మెగావాట్ల 7వ యూనిట్ 2004 సెప్టెంబర్

శ్రీరాంసాగర్‌కు 9,454 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

జగిత్యాల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి గురువారం వరద నీరు స్థిరంగా వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతం నుంచి 9,454 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టు నీటి నిల్వ 80.5 సామర్థ్యానికి ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

ఇసుక డంప్ సీజ్



అధికారులు సీజ్ చేసిన ఇసుక డంపు

సుల్తానాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నారాయణపూర్‌లో ఇసుక అక్రమ డంప్‌ను జిల్లా అధికారులు పట్టుకున్నారు. ఇక్కడి నుంచి కొన్ని నెలలుగా హైదరాబాద్, కరీంనగర్ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని అధికారులు తెలిపారు. జిల్లా మైనింగ్ ఏడీ శ్రీనివాస్ వివరాల మేరకు మండలంలోని నారాయణపూర్‌లో ఒక పాతరైస్ మిల్లు వద్ద ఇసుకను అక్రమంగా డంపు చేస్తున్నారని, మండలంలోని మానేరు పరివాహక ప్రాంత గ్రామాల నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తీసుకువచ్చి ఇక్కడ నిల్వ చేస్తున్నారని వివరించారు. తమకు అందిన సమాచారం మేరకు గురువారం తెల్లవారుజామున నిఘా పెట్టి పట్టుకున్నామన్నారు. నారాయణపూర్ రైస్ మిల్‌లో ఇసుక కుప్పలుగా పోసి రాత్రి వేళల్లో కరీంనగర్, హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. తెల్లవారుజామున రెండు లారీలు, ఒక జీపును సీజ్ చేసి ఆర్డీవో ఆఫీసుకు తరలించినట్లు ఆయన తెలిపారు. అధికారుల ఆకస్మిక దాడిలో కొన్ని వాహనాలను తప్పించినట్లు తెలిసింది.

కొండగట్టులో ఆర్జితసేవల ధరల పెంపునకు బ్రేక్

- హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు
- ధరలు పెంచొద్దని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

మల్యాల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో ఈ నెల 15నుంచి ఆర్జిత సేవల టికెట్ల రెట్లను రెట్టింపు చేస్తూ మరిన్ని కొత్తగా అర్జితసేవలను ప్రారంభించనున్నట్లు ఇటీవల దేవస్థానం అధికారులు ప్రకటించగా వాటి అమలును వాయిదా వేస్తున్నట్లు ఈవో శ్రీకాంత్‌రావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూజ టికెట్ల పెంపు భక్తులకు భారం కానుందని భక్తులు, హిందూ సంస్థలు, రాజకీయ పార్టీల నుంచి వ్యతిరేకత వచ్చింది. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దేవాదాయ శాఖ కమిషనర్, దేవస్థానం ఈవోతో గురువారం ఫోన్‌లో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో టికెట్ల పెంపు అమలు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. భక్తులకు కనీస వసతులు కల్పించక అనేక ఇబ్బందుల పడుతుంటే రాబడే ధ్యేయంగా టికెట్ల పెంపు చేపట్టడంపై విమర్శలు వెల్లువెత్తడంతో దేవస్థానం అధికారులు పెంపు యోచనకు తాత్కాలికంగా బ్రేక్ వేశారు. నూతనంగా సుప్రభాతసేవ, వడమాల భోగము, మన్యసూక్త హోమం, శనిగ్రహ పీడ నివారణ ప్రవేశపెట్టారు. గతంలో నుంచి కొనసాగుతున్న అభిషేక పూజ, చందనం పూజ, గండదీపం, శాశ్వత అభిషేకం, 11 రోజుల హారతి అర్జిత సేవల ధరలను భారీగా పెంచారు. వీటి అమలును అధికారులు వాయిదా వేశారు. కొండగట్టుకు వచ్చేది అత్యధికంగా సామన్య భక్తులేనని అయితే ధరల పెంపు భక్తులకు భారం అవుతుందని అన్నివర్గాల నుంచి నిరసనలు రావడం, ఇటీవల బీజేపీ, వీహెచ్‌పీ నాయకులు దేవస్థానం అధికారులకు ధరలు పెంచొద్దని వినతిపత్రం అందించారు. ఈనెల 15 నుంచి ప్రారంభించే నూతన పూజలలోని సుప్రబాత సేవను మంగళవారం దేవస్థానం అధికారులు ప్రారంభించి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అయితే నూతన అర్జిత సేవలు, టికెట్ల పెంపు వాయిదా వేస్తున్నటుట్లు గురువారం అధికారులు ప్రకటించడం గమనార్హం. ఎట్టకేలకు టికెట్ల ధరల పెంపు వాయిదా పడడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఈవో శ్రీకాంత్‌రావును సంప్రదించగా భక్తుల నుంచి అభ్యంతరాలు, పార్టీల నుంచి వినతులు రావడంతో ఎండోమెంట్ కమిషనర్ దృష్టికి తీసుకెళతానని వారికి హామీ ఇచ్చిన మేరకు కమిషనర్‌కు నివేదించినట్లు పేర్కొన్నారు. తదుపరి చర్యలు మళ్లీ ప్రకటిస్తామని పేర్కొన్నారు.



శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానము కొండగట్టు
గ్రా॥ ముత్యంపేట, మం॥ మల్యాల, జిల్లా॥ జగిత్యాల

క్ర.సం.	ఆర్జిత సేవా వివరములు	రుసుము
1.	సుప్రభాత సేవ	1000-00
2.	చందనం(సింధూరం) పూజలో	1500-00
3.	మన్యుసూక్త హోమం	2000-00
4.	వడమాల భోగము	1116-00
5.	శనిగ్రహ పీడ నివారణ పూజ	1000-00
6.	అంతరాలయ దర్శనం	800-00

ఆలయంలో ఏర్పాటు చేసిన ధరల సూచిక

భక్తుల సౌకర్యాలపై దృష్టి సారించాలి

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

కరీంనగర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి)/మల్యాల: కొండగట్టులో పెంచిన అర్జిత సేవా టిక్కెట్ల రేట్లను తగ్గించి, భక్తుల సౌకర్యాలపై దృష్టి సారించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ దేవాదాయ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. కొండగట్టులో భక్తులకు ఆర్జిత సేవా టికెట్లు పెంపుపై మల్యాల బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం కేంద్ర మంత్రి హోంశాఖ సహాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆలయ అధికారులపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. కొండగట్టు ఆలయంలో కనీస సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, సౌకర్యాల మీద దృష్టి సారించాల్సిన అధికారులు ఆర్జిత సేవా టికెట్ల ధరలు పెంచడ మేమిటని ప్రశ్నించారు. తక్షణమే పెంచిన ఆర్జిత సేవా టికెట్ల రేట్లను తగ్గించాలని, కొండగట్టులో కనీస సౌకర్యాల కల్పనపై దృష్టి సారించి భక్తుల ఇబ్బందులు తొలగించాలన్నారు.

శాతవాహనలో యాంటీ ర్యాగింగ్‌పై సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ కోటేశ్వర్, పక్కన ఎస్‌యూ రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుజాత

గణేశ్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): యాంటీ ర్యాగింగ్, మహిళా భద్రత, మాదక ద్రవ్యాల నియంత్రణపై శాతవాహన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్‌లో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుజాత అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి మాట్లాడుతూ ర్యాగింగ్ చేసినట్టు తెలిస్తే కళాశాల నుంచి డిస్మిస్ చేయడమే కాకుండా పోలీస్ కేసు నమోదవుతుందన్నారు.

కొత్తపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం చట్టరీత్యా నేర మని అలాంటి విద్యార్థులు శిక్షార్హులు అవుతారని అన్నారు. షీ టీమ్స్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో ఎవరినీ వేధించవద్దన్నారు. కేసు నమోదైతే జీవితంలో వారికి ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగం రాదని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుజాత మాట్లాడుతూ విద్యార్థులు అనవసర విషయాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికాంత్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ రమాకాంత్, చీఫ్ వార్డెన్ డాక్టర్ నజీముద్దీన్ మున్వర్, హాస్టల్ వార్డెన్స్ డాక్టర్ కృష్ణకుమార్, సావిత్రి, కేర్ టేకర్ సంధ్య, రమేష్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా గోదావరి హారతి



గోదావరి మాతకు హారతి ఇస్తున్న అర్చకులు, భక్తులు

ధర్మపురి, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పురస్కరించుకుని ధర్మపురి వద్ద గోదావరి హారతి 23వ రోజు గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌శర్మ భక్తులను ఉద్దేశించి ధార్మిక ప్రసంగం చేశారు. కార్తీక మాసం ఆరంభం నుంచి జరుగుతునన కార్యక్రమంలో భాగంగా ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, మహిళలు మంగళ వాయిద్యాలు వెంటరాగా గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. రాత్రి వరకు నదీ మాతకు హారతి ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, అర్చకలు, వేదపండితులు, శారదా మహిళా మండలి, వాసవి మహిళా మండలి సభ్యులు, కరీంనగర్ తిరుమల సేవా గ్రూపు సభ్యులు, పెద్దపల్లి శ్రీ వల్లి సేవా గ్రూపు సభ్యులు, స్థానిక మహిళలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

18న ఉమిద్ పోర్టల్ వక్ఫ్‌పై అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న సమద్‌నవాబ్

కరీంనగర్ అర్బన్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఉమిద్ పోర్టల్ వక్ఫ్‌పై ఉమ్మడి జిల్లా అవగాహన సదస్సును ఈ నెల 18న నిర్వహిస్తున్నామని, సదస్సుకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని జిల్లా వక్ఫ్ బోర్డు ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ సమద్‌నవాబ్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మా ట్లాడారు. నెల 18న నగరంలోని కరీంనగర్ ఫంక్షన్ హాల్‌లో ఉమిద్ పోర్టల్ వక్ఫ్‌కు సంబంధించిన మూడు అంశాల మీద చర్చ నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఈద్గా, దర్గా, ఖబ్రస్తాన్, మసీద్ , మదర్సా కమిటీ అధ్యక్షులు, సభ్యులు, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు, మైనారిటీ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ తాజుద్దీన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ లయాక్, అబ్దుల్ రెహమాన్, ఎండీ చాంద్, ఇర్ఫాన్, మొహమ్మద్ ఖలీముద్దీన్, మహమ్మద్ ఆమేర్, మన్సూర్, తవక్కలి తదితరులు పాల్గొన్నారు.

తీయని బాధ

నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం

సుభాష్‌నగర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): చక్కెర.. ప్రతి మనిషి జీవితంలో కీలకపాత్ర వహిస్తుంది.. ఏదైనా శుభవార్త విన్నప్పుడు నోటిని తీపి చేసుకో అనడం పరిపాటి. ప్రస్తుతం ఆ నానుడి మారుతోంది.. ప్రతి ఒక్కరూ చక్కెరకు సాధ్యమైనంత దూరంగా ఉండండి అంటున్నారు. ఇందుకు కారణం మధుమేహం.. మన దేశంలో దాదాపు 12 కోట్లమంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. 14 కోట్లకు పైగా ప్రీడయాబెటిస్ (భవిష్యత్‌లో డయాబెటిస్ వచ్చేవారు) స్థితిలో ఉన్నారు. ఇన్సులిన్‌ను కనుగొన్న ఫ్రెడరిక్ బ్యాంటింగ్ జయంతి నవంబరు 14. ప్రపంచ వ్యాప్తంగా అతివేగంగా పెరుగుతున్న మధుమేహవ్యాధిని దృష్టిలో ఉంచుకొని ఐడీఎఫ్, (డబ్ల్యూహెచ్‌వో) ప్రపంచ ఆరోగ్య సంస్థలు సంయుక్తంగా ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి ప్రతి సంవత్సరం నవంబరు 14ను ప్రపంచ మధుమేహ దినంగా 1991 నుంచి నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సర నినాదం 'మధుమేహ వ్యాధి రోగుల శ్రేయస్సు'.



మధుమేహం అంటే ఏమిటి?

ఇన్సులిన్ శరీరంలో సరిగా తయారు కాకపోవడం వల్ల, ఇన్సులిన్ సరిగా ఉపయోగపడక పోవడంవల్ల రక్తంలో షుగర్ లెవల్ అతిగా పెరిగిపోతుంది. ఇది హానికరం. ఇది దీర్ఘకాలిక వ్యాధి. ఒక్కసారి వచ్చిందంటే జీవితాంతం ఉంటుంది. కాబట్టి ఈ జబ్బుకు వైద్యం చేసే సమయంలో రోగితో పాటు అతని కుటుంబ సభ్యులు కూడా బాధ్యత భాగం తీసుకోవాలి. జబ్బు లక్షణాలు, దాని ప్రభావాల గురించి అవగాహన పెంచుకొని షుగర్ లెవల్స్‌ను అదుపులో పెట్టుకోవాలి. సరైన వ్యాయామం చేస్తే, ఆహార నియమాలు, డాక్టర్ ఇచ్చే సలహాలు పాటించాలి. మధుమేహ రోగులు అదుపులో ఉన్న చక్కెర శాతంతో సాధారణ జీవితం గడపవచ్చు. కనీసం రోజుకు ఏడు గంటలు నిద్రపోవాలి. ధూమపానానికి, మద్యపానానికి దూరంగా ఉండండి. కొలెస్ట్రాల్‌ను, శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి.

ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు

మధుమేహ రోగులు చిన్న మార్పులతో సాధారణ ఆహారం తీసుకోవచ్చు. చక్కెర, తీపివస్తువులు, వెన్న, నెయ్యి అతిగా నూనెలు వాడవద్దు. కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. తెల్లని బియ్యం, తెల్లని బ్రెడ్, మైదాపిండి వాడకం తగ్గించాలి. వాటి స్థానంలో దంపుడు బియ్యం, బ్రౌన్ బ్రెడ్, ఓట్స్ లాంటివి వాడటం మంచిది. తాజా కూరగాయల్ని, పండ్లను ఎక్కువగా తీసుకోవాలి.

వైద్యుల సలహాలు పాటించాలి..

- డాక్టర్ రఘురామన్, సీనియర్ ఫిజీషియన్



డయాబెటిక్ వచ్చినవారు సకాలంలో డాక్టర్‌ను సంప్రదించాలి. డాక్టర్ సూచించిన విధంగా మందులు వాడుతూ సలహాలు సూచనలు పాటించాలి. ఆహార నియమాలను పాటించాలి. డయాబెటిస్ ఉందని భయపడాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. మూడు నెలలకు ఒకసారి రక్త పరీక్షలు మెరుగ్గా చేసుకొవాలి. సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్ష, ఈసీజీ, కిడ్నీ పరీక్షలు చేసుకోవాలి. డయాబెటిస్ రాకుండా ఉండాలంటే తగినంత శారీరక శ్రమ చేస్తూ సమతుల్య ఆహారం తీసుకోవాలి. రోజు కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. పౌష్టికాహారం లోపంతో టైప్-5 డయాబెటీస్‌ను గుర్తించారు. ఈ విషయాన్ని ఇటీవల కేరళలో నిర్వహించిన అఖిల భారత మధుమేహ వైద్యుల సదస్సులో నిపుణులు వెల్లంచారు. సాధారణంగా వివిధ కారణాల వల్ల ప్రాంక్రియాస్ చెడిపోతే షుగర్ వ్యాధి వస్తుంది. కాని టైప్-5 పౌష్టికాహార లోపం వల్ల వస్తుందని గుర్తించారు. వీరు చూడడానికి సాధారణంగానే కనిపిస్తారు.

ప్రమాదకరంగా వరదకాలువ వంతెనలు

- కూలిన రక్షణ గోడలు



ముత్యంపేట శివారులో వాహనాలు ఢీకొనడంతో కూలిన రక్షణగోడ

మల్యాల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): వరదకాలువ వంతెనల వద్ద నిర్మించిన రక్షణగోడలు కూలి ప్రమాదకరంగా మారాయి. మల్యాల మండలంలోని రాంపూర్, గొల్లపల్లె, రామన్నపేట, నూకపల్లి, ముత్యంపేట, సర్వాపూర్ గ్రామాల పరిధిలో గల వరదకాలువపై రహదారిపై వంతెనలు నిర్మించగా వాటి రక్షణగోడలు చాలా చోట్ల వాహనాలు ఢీకొని ధ్వంసం అయ్యాయి. టిప్పర్లు, ఇతరవాహనాలు ఢీకొనడంతో దెబ్బతింటున్నాయి. నెలల తరబడి వాటికి మరమ్మతులు చేపట్టకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.



వాహనం ఢీకొని ధ్వంసం అయిన రక్షణ గోడ

ఖాళీ బిందెలతో మహిళల నిరసన



మాచర్లవాడలో ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ఓదెల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మాచర్ల వాడలో వారం రోజులుగా తాగునీటి ఎద్దడి నెలకొంది. మహిళలు గురువారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. వారం రోజులుగా నల్లాల నీరు రావడంలేదని, దీంతో చేత బావుల వెంట తిరుగుతు కలుషిత నీటిని తాగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని వాపోయారు. నల్లాల నీటి సౌకర్యం కల్పించాలని మాచర్ల వీధి వాసులు అధికారులను కోరుతున్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై విస్తృత ప్రచారం

(5వ పేజీ తరువాయి)

పంటను కొనుగోలు చేస్తారని అవగాహన కల్పిస్తున్నారు. ఒకసారి నాటితే నాలుగవ యేట నుంచి 35 ఏళ్ల వరకు యేటా దిగుబడి వస్తుందని వివరిస్తు న్నారు. ఇది జూలై నెల నుండి మొదలు జనవరి నెల వరకు గెలలు పెడుతూ నిరంతర దిగుబడి ఉంటుందని వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

ఎకరానికి పది నుంచి 15 టన్నుల దిగుబడి

- జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి



ఆయిల్‌పామ్ దిగుబడి ఎకరానికి 10 నుంచి 15 టన్నుల వరకు వస్తుంది. టన్నుకు రూ.19 నుంచి రూ. 21 వేల వరకు డిమాండ్ ఉంది. ప్రభుత్వమే 90 శాతం సబ్సిడీతో మొక్కలు ఇస్తుంది. ఎకరానికి 57 మొక్కలు అవసరం. వాటికి రైతులు వాటా రూ.1140 చెల్లిస్తే సరిపోతుంది. సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవుపల్లిలో ఆయిల్‌పామ్ నర్సరీ ద్వారా మొక్కల సరఫరా జరుగుతుంది. ఈ పంటకు డ్రిప్ ఇరిగేషన్ తప్పనిసరి. దీనికి కూడా ప్రభుత్వం 90 నుంచి 100 శాతం సబ్సిడీ ఇస్తుంది. మొక్కలకు రైతువాటా, డ్రిప్‌నకు ఆయిల్‌పామ్ కంపెనీ వారే చెల్లించి, దిగుబడిలో కొంత మినహాయించుకుంటారు.ఎకరానికి రూ.51 వేలను ప్రోత్సాహంగా నాలుగేళ్లపాటు కల్పిస్తారు.

పదివేల ఎకరాల సాగు లక్ష్యం

- శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి



జిల్లాలో పదివేల ఎకరాలు సాగు చేయాలని లక్ష్యం. కాల్వశ్రీరాంపూర్ మండలంలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్న నేపథ్యంలో దాని సామర్థ్యానికి 10 వేల ఎకరాలు పరిమితిగా నిర్ణయించారు. ప్రస్తుతం జిల్లాలో 3600 ఎకరాల్లో సాగవుతుంది. పామాయిల్ తోటలో మొక్కల మధ్యన అంతరపంటలుగా మొక్కజొన్న, పత్తి, పెసర్లు, మినుములు, బబ్బెర్లు, వేరుశెనగ, పొద్దుతిరు గుడు, మునగ, పలు కూరగాయలు, పూలసాగు చేసు కోవచ్చు. పంట చేతికందే వరకు మూడు ఏళ్లపాటు ఆదాయం పొందవచ్చును. యాసంగి సీజన్‌లో వరి విస్తీర్ణం తగ్గించి, దాని స్థానంలో ఆయిల్ పామ్ సాగు చేయాలన్నారు.

జిల్లాలో 20 సహకార సంఘాలు...

- శ్రీమాల, జిల్లా సహకార శాఖ అధికారి



జిల్లాలో అదనంగా మరో రెండు వేల ఎకరాలలో ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాన్ని విధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న 20 సొసైటీలలో ఒక్కొక్క సొసైటీకి వంద ఎకరాల లక్ష్యాన్ని ఏర్పాటు చేసి, ఆ పరిధిలోని ఐదు ఎకరాల నుంచి 10 ఎకరాల పైననున్న రైతులను ఎంపిక చేస్తున్నాం. జిల్లాస్థాయిలో ఇప్పటికే మూడు శాఖల సమన్వయంతో సమావేశాలు జరిపాం. అదనపు సాగు కోసం కొందరిని ఎంపిక చేస్తాం. ఇప్పటికే ఆసక్తిగల రైతుల జాబితాను తయారు చేసి జిల్లా అధికారులకు పంపించాం.

ఖనిలో వైభవంగా గోదావరి మహాహారతి



మహాహారతి ఇస్తున్న అర్చకులు వోజ్జల వెంకటేశ్వరశర్మ, భక్తులు

కోల్‌సిటీటౌన్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని సమ్మక్క-సారలమ్మ జాతర స్థలంలో బుధ వారం రాత్రి గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గోదారమ్మకు మహాహారతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాశీవిశ్వేశ్వరాలయం అర్చకుడు వోజ్జల వెంకటేశ్వర శర్మ, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గోదావరి వద్ద ఉన్న పరమశివునికి అభిషేకం నిర్వహించి పూజలుచేశారు. గోదారమ్మకు నక్షత్ర హారతి, కర్పూర హారతి, ధూపహారతిలతో మహాహారతి ఇచ్చారు. కళాకారిణి ఉజ్వల శిష్య బృందం కూచిపూడి, భరత నాట్య నృత్యాలతో ఆధ్యాత్మిక శోభతో అలరించింది. ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ, డాక్టర్ లక్ష్మీవాణి మాట్లాడుతూ నదీ తీరాలు ఋషులు, మహర్షులు తపస్సు ఆచరించిన ప్రాంతమన్నారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల హిందువులను ఏకీకృతం చేయవచ్చన్నారు. చార్టెడ్ అకౌంటెంట్ సత్యనారాయణగౌడ్, మోతిపాటి ఆనంద్, డాక్టర్ రమ్యచిరంజీవి, ఉత్సవ సమితి ప్రతినిధులు తాటిపల్లి వెంకన్న, పల్లెర్ల చంద్రమౌళి, గండెశ్రీ భవానివీరేశం, గుండా మంజుల, అంశాల వీరేశం, తనుకు మంజుల, నగునూరి అంజలి, గుండా రమేష్, శైలజ, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



కొనుగోలు సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. గురువారం మీర్జంపేట, వెన్నంపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు కోతలు, కటింగ్‌ల పేరుతో దోపిడి చేశారని, తమ ప్రభుత్వ హయంలో ఎలాంటి మోసాలకు తావులేకుండా, అమ్ముకున్న 48 గంటల్లోనే డబ్బులు అకౌంట్లలో జమ అవుతున్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ రైతుల కోసం మొసలి కన్నీరు కార్చుతూ రోడ్డు మీదకు వస్తున్నారని, ఈ విషయంలో రైతులు ఆలోచన చేయాలన్నారు. మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, సింగిల్ విండో ఛైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సదయ్య, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, సొసైటీ సీఈఓలు కోలేటి శ్రీనివాస్, విజయేందర్ పాల్గొన్నారు.

జూలపల్లి, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకుని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. వడుకాపూర్ , కాచాపూర్, కుమ్మరికుంట, జూలపల్లి, కోనరావుపేట గ్రామాల్లో గురువారం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. విండో ఛైర్మెన్ వేనుగోపాల్‌రావు, వైస్‌ఛైర్మెన్ కంది మల్లారెడ్డి, మార్కెట్ కమిటి వైస్‌ఛైర్మెన్ పోచాలు, నాయకులు బొజ్జ శ్రీనివాస్, లోక జలపతిరెడ్డి, తొంటి మదుకర్, మాజీ సర్పంచ్ సంతోష్‌రావు, మెతుకు కాంతయ్య, కన్నం రాంనారాయణ, సతీష్, చిన్నలింగయ్య, అంజయ్య, బండి స్వామి, కొమురయ్య, మల్లయ్య, యాదయ్య, కనకట్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

పాలకుర్తి, (ఆంధ్రజ్యోతి): ఈసాలతక్కళ్ళపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల మేలు కోరే ప్రభుత్వమని, రైతులు నష్టపోవద్దని ప్రతీ పంటను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఎల్కలపల్లి, గుంటూర్ పల్లి, రామరావుపల్లె గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను మక్కాన్‌సింగ్ సేవసమితి ఛైర్మన్ మనాలిఠాకూర్ ప్రారంభించారు. మాజీ ఎంపీపీ గంగాధరి రమేష్ గౌడ్,కన్నాల ప్యాక్స్ ఛైర్మెన్ బయ్యపు మనోహర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రభాకర్ మృతదేహానికి మంత్రినివాళి

ధర్మారం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ధర్మారం వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ నారప్రభాకర్ భౌతికకాయాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సందర్శించారు. ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మంత్రి అన్నారు. ప్రభాకర్ అనారోగ్యంతో బాధపడు తూ చికిత్స పొందుతున్నాడు. గురువారం హైదరా బాద్‌లోని ఇంట్లో గుండె పోటు రావడంతో మరణించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభాకర్ మృత దేహాన్ని స్వగృహం ధర్మారం తీసుకురాగ పలు వురు సందర్శించారు. వ్యవసాయ మార్కె ట్‌కు తొలి ఛైర్మన్‌గా, వైస్ ఎంపిపిగా బాధ్యతలు నిర్వహించారు.

అందెశ్రీ మరణం కళారంగానికి తీరని లోటు



అందెశ్రీ సంతాప సభలో నివాళులర్పిస్తున్న కళాకారులు

కోల్‌సిటీటౌన్, నవంబర్ 13(ఆంధ్రజ్యోతి): సహజ కవి, ప్రజావాగ్గేయ కళాకారులు, రచయిత, గాయకులు డాక్టర్ అందెశ్రీ మరణం తెలంగాణ కళారంగానికి, సమాజానికి తీరని లోటని గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కనకం రమణయ్య అన్నారు. గురువారం గోదావరిఖనిలోని సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్‌లో అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు. అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. రమణయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఎంతో అద్భుతమైన గీతాలను రచించి ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిన ఉద్యమ కళాకారులు అందెశ్రీ అని కొనియాడారు. ఎన్నో సామాజిక చైతన్య గీతాలను, జానపద గీతాలను, రచనలను రచించిన అందెశ్రీ మరణం తెలంగాణ కళాకారులకు తీరని లోటన్నారు. సమాఖ్య ప్రధానకార్యదర్శి మాదరి వాసు, సలహాదారులు రాజమౌళి, సీనియర్ కళాకారులు రేణిగుంట రాజమౌళి, లేల్లెల వెంకటేశ్వరరావు, అట్ల జగ్గయ్య, దుర్గం రాజేశ్వరరావు, నాగుల శ్రీనివాస్, నూకల మొండి, సంపత్ తదతరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

కోల్‌సిటీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రామగుండం నగర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు, ప్రభుత్వం, సింగరేణి నిధులతో మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గురువారం గోదావరిఖని చౌరస్తాలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రామగుండంలో మరో ఆరు నెలల కాలంలో షాపింగ్ కాంప్లెక్స్‌లు అందుబాటులోకి వచ్చి ప్రజలకు వాణిజ్య సౌకర్యాలు మరింత పెరుగుతాయని, పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్పొరేషన్‌లో 50డివిజన్లలో ప్రజలకు మౌలిక సదుపాయాల్లో భాగంగా రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, మంచినీటి సౌకర్యాన్ని కల్పించడానికి కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చినట్టు చెప్పారు.

ప్రతి గింజను కొనుగోలు చేయాలి

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చెప్పారు. జనగామలో ఐకేపీ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. గ్రామానికి త్వరలో రూ.3కోట్లు కేటాయించడం జరుగుతుందని, ఇప్పటికే అండర్ గ్రౌండ్‌డ్రైనేజీ పనులకు రూ.1కోటి కేటాయించామని, జనగామలో రూ.45లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. పంటకు దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు.

కళ్యాణ్‌నగర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోదావరిఖని ప్రెస్‌క్లబ్ బాయ్ దస్తగిరి కుటుంబాన్ని గురువారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరామర్శించారు. శివాజీనగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. దస్తగిరి మరణం తీరనిలోటని, అందరితో ఆప్యాయంగా ఉంటూ పలుకరించేవాడని, దస్తగిరి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రూ.20వేలు దస్తగిరి కుమారుడు సమీర్‌కు అందజేశారు.

ధ్వంసమైన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా

ఓదెల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొత్కపల్లి పెద్దమ్మ ఆలయం ముందున్న పోతరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తానని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేమసాగర్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి మద్యం మత్తులో ఓ వ్యక్తి విగ్రహాన్ని ధ్వంసం చేయగా, ముదిరాజ్ సంఘం నాయకులు అతన్ని పోలీసులకు అప్పగించారు. గురువారం కాంగ్రెస్ నాయకుడు విగ్రహాన్ని పరిశీలించారు. సింగిల్ విండో ఛైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ దాసరి రాజన్న, మాజీ ఉపసర్పంచ్ వంగ శ్రీనివాస్, మేకల అనిల్ పాల్గొన్నారు.

వైన్‌షాప్‌ను తరలించాలి

యైటింక్లయిన్‌కాలనీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వాటర్ ట్యాంక్ చౌరస్తా సమీపంలో స్థానికులకు ఇబ్బందికరంగా ఉన్న వైన్‌షాప్‌ను మరోచోటుకు తరలించాలని గురువారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. స్కూల్‌కు, ఆలయానికి వెళ్ళే దారిలో వైన్స్ ఉన్న కారణంగా రద్దీ ఎక్కువగా ఉంటున్నదని, విద్యార్థులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వైన్స్ వద్ద రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని లేదా మరోచోటుకు దుకాణాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నేత్రదానం

యైటింక్లయిన్‌కాలనీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): భాస్కర్‌రావు నగర్‌కు చెందిన బండారి శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోగా ఆయన నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బంది నేత్రాలను సేకరించారు. తల్లి నాగమణి, భార్య స్వర్ణలతను అభినందించారు.

జిల్లా మహాసభల కరపత్రాల పంపిణీ

జ్యోతినగర్, నవంబరు13(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 16న జిల్లా కేంద్రంలో జరిగే మహాసభల విజయవంతం చేయాలని యూనియన్ ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి కోరారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

సుల్తానాబాద్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): స్వప్నకాలనీలోని సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీనగర్‌కు చెందిన ఏళ్లే సమ్మయ్య సరోజన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించగా, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు జూలురు అశోక్, ఎల్లంకి వైకుంఠం, సిరిపురం రమేష్, రాజేశం దంపతులు, తుమ్మ రాజ్ కుమార్, శెట్టి శ్రీనివాస్, రవి, భూమయ్య పాల్గొన్నారు.



నాణ్యమైన బొగ్గు సరఫరా మన కర్తవ్యం



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉద్యోగులు

రామగిరి, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయడం సింగరేణి కర్తవ్యమని ఆర్జీ-3,ఏపీఏ జీఎంలు సుధాకర్‌రావు, నాగేశ్వర్‌రావులు పేర్కొన్నారు. బొగ్గు నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకొని జీఎం కార్యాలయంలో గురువారం వాల్‌పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం బొగ్గు నాణ్యత పెంపుదలకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఉద్యోగులకు, అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎంఆర్‌సిరెడ్డి, కొటరవీందర్‌రెడ్డి, అధికారులు కొలశ్రీనివాస్, యాదయ్య, రామ్మోహన్, సత్యనారయణ పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, (ఆంధ్రజ్యోతి): ఆర్జీ-2 జీఎం బీ వెంకటయ్య క్వాలిటీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులు నాణ్యతా వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. నాణ్యమైన బొగ్గుతోనే సంస్థ భవిష్యత్తు ఉంటుందని, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయడం ఉద్యోగుల బాధ్యతన్నారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయడంలో ఆర్జీ-2 ఏరియా ద్వితీయ స్థానంలో నిలవడం ఉద్యోగుల కృషి ఫలితమేనని పేర్కొన్నారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ రవీందర్, ఎస్వోటూ జీఎం రాముడు, అధికార ప్రతినిధి అరవిందరావు, అధికారులు చంద్రశేఖర్, రాంరెడ్డి, వెంకట రామచంద్ర, సుభాష్, సునీత, వేణుగోపాల్, వంశీధర్, సాధన్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సింగరేణికి మరో జాతీయ అవార్డు



మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సీఎండీ

గోదావరిఖని, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థకు మరో జాతీయ అవార్డు దక్కింది. స్వచ్ఛత స్పెషల్ క్యాంపెన్ 5.0 కార్యక్రమంలో సింగరేణి సంస్థ జాతీయ స్థాయిలో అత్యుత్తమ కంపెనీగా ఎంపికైంది. గురువారం సాయంత్రం ఢిల్లీలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అవార్డును సంస్థ సీఎండీ బలరాంనాయక్‌కు అందజేశారు. ఈ అవార్డు బొగ్గు, విద్యుత్ ఉత్పత్తి, గ్రీన్ ఎనర్జి వంటి ఉత్పత్తుల్లోనే కాకుండా పచ్చదనం, పరిశుభ్రతలో కూడా సింగరేణి జాతీయ స్థాయిలో పని చేస్తుందని గుర్తించడానికి ఇదొక నిదర్శనమని ఈ సందర్భంగా సీఎండీ అన్నారు. జాతీయ స్థాయిలో 14బొగ్గు సంస్థలు పాల్గొన్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెన్ 5.0లో సింగరేణి అగ్రస్థానంలో నిలిచింది.

ఆర్జీ-2ను సందర్శించిన డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) సూర్యనారాయణ గురువారం ఆర్జీ-2ను సందర్శించారు. ఓసీపీ-3 ప్రాజెక్టును తనిఖీ చేసిన ఆయన వ్యూపాయింట్ నుండి పని స్థలాలను పరిశీలించారు. ఆర్వీఆర్ ఓబీ కంపెనీ పని స్థలాలను తనిఖీ చేశారు. సీహెచ్‌పీలో బొగ్గు రవాణాను పరిశీలించారు. రక్షణ, ఉత్పత్తి, రవాణాలపై సూర్యనారాయణ స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. డైరెక్టర్ వెంట జీఎం బండి వెంకటయ్య, ఎస్వోటూ జీఎం రాముడు, అధికారులు సంతోష్ కుమార్, సుజన్‌మెహర్, ఉదయ్‌హరిజన్, భరతకుమార్ ఉన్నారు.

కెచ్ కేంద్రాన్ని ప్రారంభించిన డైరెక్టర్

గోదావరిఖని, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కెచ్ (శిశు సంరక్షణా కేంద్రం)ను గురువారం డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్‌వీ సూర్యనారాయణ ప్రారంభించారు. డైరెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల సంరక్షణ గురించి ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో పిల్లలు సురక్షితమైన, శుభ్రమైన ఆటలతో కూడిన వాతావరణాన్ని కల్పించడం వలన మహిళా ఉద్యోగులు ఆందోళన లేకుండా పని చేసుకోవచ్చన్నారు. ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, అధికారులు చంద్రశేఖర్, పిట్ సెక్రటరీ ఈ రాజు, డీ శ్రావణ్ కుమార్, కెరామమోహన్, రమేష్, కేడీఎన్ ప్రసాద్, వీరరెడ్డి, ధనలక్ష్మీబాయి, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకు కృషి



సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

గోదావరిఖని, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీల పరిష్కారానికి కృషిచేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణిలో స్ట్రక్చర్ సమావేశాలు జరుగక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, యాజమాన్యంతో జరిగే సమావేశాల్లో చర్చించి కొన్ని సమస్యల్ని పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు. స్వంత ఇంటి పథకం అమలు, మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ సూపర్‌వైజర్‌లను సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. మెడికల్ బోర్డును నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. 150 మస్టర్ల సర్క్యులర్‌ను అమలు చేయడంలో కార్మికులపై ఒత్తిడి చేయమని యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, వైవీరావు, ఆరెల్లి పోషం, గౌతం గోవర్ధన్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐక్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్



కాల్వశ్రీరాంపూర్, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): ఐక్య ఉపాధ్యాయ సంఘం యుటీఎఫ్ అనుబంధ మైనారిటీ గురుకుల పాఠశాలల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మంగపేటకు చెందిన ఉపాధ్యాయుడు ఒల్లాల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, భూపేం దర్ కౌర్ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

బాలల భవిష్యత్‌కు పాఠశాలలోనే పునాది



బాలల దినోత్సవంలో పాల్గొన్న చిన్నారులు, నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్, నవంబరు13(ఆంధ్రజ్యోతి): నిష్ణాతులైన అధ్యాపకులచే అత్యున్నత బోధన ద్వారా బాలల భవిష్యత్‌కు బీజాలు ఏర్పడతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గురువారం అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడకలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని, క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులు చదివి తల్లితండ్రులకు, పాఠశాలకు పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గురువులతోనే విద్యార్థుల జీవితాల్లో క్రమశిక్షణ



చిల్డ్రెన్స్ డే సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన

ధర్మారం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణ అలవాటు పడేది గురువులతోనేనని మండల విద్యాధికారి పి.ప్రభాకర్ అన్నారు. గురువారం సాయి మణికంఠ మాడ్రన్ హైస్కూల్లో నిర్వహించిన ముందస్తు బాలల దినోత్సవ వేడుకల్లో మాట్లాడారు. పిల్లలు పాఠశాల స్థాయిలో క్రమశిక్షణ నేర్చుకుంటారని అది వారి జీవితంలో ఎదుగుదలకు ఉపయోగకరంగా మారుతుందన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయుడు

ధర్మారం, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆదర్శ పాఠశాలలోని పలువురు విద్యార్థులు ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్ తెలిపారు. ఈ నెల 12న, కరీంనగర్ క్రీడా పాఠశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలో విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17లో తమ్మల మనోజ్ఞ ట్రిబుల్ జంప్‌లో ప్రథమ, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం సాధించింది. సంపతి రక్షిత హైమర్ త్రోలో ప్రథమ, డిస్కస్ త్రోలో ద్వితీయ స్థానంలో నిలువగా, వై.జోత్న త్రిపుల్ జంప్‌లో ద్వితీయ స్థానం సాధించింది. అథ్లెటిక్‌లో గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 14 నుంచి 16 వరకు రంగారెడ్డి జింఖానా గ్రౌండ్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. గోదావరిఖనిలో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన బద్రి, అశ్రిత, ఎన్.సంధ్యలు నల్గొండలో జరిగే 69వ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య, మేకల సంజీవ్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉపన్యాస పోటీల్లో ఎలిగేడు విద్యార్థులు

ఎలిగేడు, నవంబరు13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు ఆటలు, వ్యాయామం, కరాటే నేర్చుకోవాలని స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం గండ్ర దేవేందర్ రావు అన్నారు. బుధవారం సుల్తానాబాద్‌లో జరిగిన జిల్లాస్థాయి సోషల్ మీడియా లాభాలు నష్టాలు అనే అంశంపై జరిగిన ఉపన్యాస పోటీల్లో ఎలిగేడు ఉన్నత పాఠశాల విద్యార్థిని విజ్ఞత, ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. అలాగే జిల్లా స్థాయి నిర్వహించిన గ్రూప్ క్విజ్‌లో వెంకటతేజ మొదటిస్థానంలో నిలిచాడు. వీరిని గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభినందించారు. గైడ్ టీచర్ గంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



కొలనూర్ లో క్రీడాకారులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

ఓదెల, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): కొలనూర్ హైస్కూల్‌కు చెందిన రేండ్ల శ్రావ్యశ్రీ, సౌమ్యశ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గురువారం విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు. జోనల్ స్థాయి అథ్లెటిక్ మీట్ షాట్‌పుట్, అండర్ 17 బాలికల విభాగంలో శ్రావ్యశ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు, సౌమ్యశ్రీ జోనల్ స్థాయిలో షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. పిడి పూరెల్ల సదయ్యను అభినందించారు. జీగురు ఐలయ్య, దేవరకొండ సత్యం, మాజీ సర్పంచ్ సామ శంకర్, మాజీ ఎంపిటిసి కారెంగుల శ్రీనివాస్,గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కోల్‌సిటీ, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): నిర్మల్ కోర్టులో న్యాయవాది అనీల్‌కుమార్‌పై దౌర్జన్యం చేయడాన్ని నిరసిస్తూ గురువారం గోదావరిఖని కోర్టుల్లో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు విధుల బహిష్కరణతో జిల్లా అదనపు న్యాయస్థానం, సీనియర్ సివిల్ జడ్జి, మున్సిఫ్ కోర్టుల్లో విచారణలు నిలిచిపోయాయి. తౌటం సతీష్, సంజయ్‌కుమార్, ముచ్చకుర్తి కుమార్, గోపాల్‌రెడ్డి, ఉమర్, ప్రదీప్‌కుమార్, రాగం శ్రీధర్, సుజాత పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యం

అంతర్గాం, నవంబరు 13(ఆంధ్రజ్యోతి): రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. గురువారం బీ పవర్ హౌస్ గడ్డ నుంచి విలేజ్ రామగుండం వరకు రోడ్డు వెడల్పు కోసం జరుగుతున్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. దీటి బాలరాజు, మహంకాళి స్వామి, మహేష్, మహ్మద్, హరిప్రసాద్, అప్పాసి శ్రీనివాస్ ఉన్నారు.